ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జూన్ 2, 2026

## పోరాట స్ఫూర్తికి ప్రతీక తెలంగాణ..
# తెలుగులో శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు ఇరువురు అగ్రనేతలు సామాజిక మాధ్యమాల వేదికగా 'తెలుగు'లో ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన సందేశంలో తెలంగాణ ప్రజల సృజనాత్మకతను, వ్యాపార నైపుణ్యాలను కొనియాడారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.



నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. 3 నోటిఫికేషన్‌లు విడుదల చేసిన టీజీపీఎస్సీ 2



కారుణ్య నియామకాలకు పెళ్లైన కూతుర్లూ అర్హులే.. సుప్రీంకోర్టు చారిత్రాత్మక ద తీర్పు 2



ఒకే యువతిపై 700 మంది రేప్.. బ్రిటన్ పార్లమెంట్‌లో షాకింగ్ నిజాలు 2



మూసేసే ముందు కొన్న లాటరీ టికెట్.. రాత్రికి రాత్రే కోటీశ్వరురాలైన మహిళ.. ! 3



ఇటీవల అంబర్ పేటలో సీజ్ చేసిన కల్తీ పెరుగు ప్లాంట్

బాపునగర్‌లో వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేస్తున్న అధికారులు



## అంతన్నరు.. ఇంతన్నరు..
# తీరా చూస్తే తుస్సుమన్నరు..!

- అధికారుల హల్‌చల్.. వారం ముచ్చటేనా?
- సీజ్ చేసినోళ్లు తెల్లారే సదురుకుంటుండ్రు..
- కేసులు, సీజుల ముచ్చట ఏమాయె?
- గప్పుడు 'హత్యాయత్నం' అన్నారు.. గిప్పుడు 'సల్లబడ్డరు'!
- మతలబేందో తెల్వక జనం నెత్తి పట్టుకుంటుండ్రు
- కాస్టిక్‌సోడా పెరుగు దొరికినా కాకతాళీయమేనా?..
- అరకొర జరిమానాలతో కల్తీ కేటుగాళ్లకు లైసెన్స్ ఇచ్చినట్లా?
- సామాన్యుడి ప్రాణాలతో వ్యాపారుల చెలగాటం!
- పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ ఏమాయే?..
- పీడీ యాక్ట్' హెచ్చరికలు గాలికి ఎగిరిపాయె!
- కల్తీల కాదేదీ అనర్థం..అంబర్‌పేటల అంతా నకిలీమయం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 2:** గప్పుడు సూస్తే.. రంకెలేసింద్రు, గిప్పుడు సూస్తే.. గప్‌చుప్ అయింద్రు!.. "కల్తీ కేటుగాళ్ల గుండెల్లో నిద్రపోతాం.. పీడీ యాక్ట్‌లు పెట్టి లోపల వేస్తాం" అంటూ మన అధికారులు చేసిన హడావుడి చూసి, జనం అప్పట్లో 'అబ్బా.. గిట్ల కదా ఉండాలె' అని మురిసిపోయారు. తీరా చూస్తే.. ఆ హల్ చల్ కాస్త 'వారం ముచ్చట' గానే మిగిలిపోయింది. కాస్టిక్ సోడా కలిపిన కల్తీ పెరుగు దొరికినా అది 'కాకతాళీయం' అని సర్దుకునింద్రు. గప్పుడు 'హత్యాయత్నం' కేసులు పెడతామన్న నోళ్లే.. గిప్పుడు 'సల్లబడి' అరకొర జరిమానాలతో సరిపెడుతున్నాయి. సీజ్ చేసినోళ్లే.. తెల్లారేసరికి సదురుకుని షాపులు తెరిపిస్తే, దీని వెనకున్న 'మతలబు' ఏంటో తెల్వక జనం నెత్తి పట్టుకునింద్రు. పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ హెచ్చరికలు గాలికి ఎగిరిపోయాయా? కల్తీగాళ్లకు జరిమానాల పేరుతో లైసెన్స్ ఇస్తున్నట్లా? అనే అనుమానాలు వస్తున్నాయి. 'కల్తీకి కాదేదీ అనర్థం' అన్నట్టు తయారైన ఈ దందా వెనక అసలు కథ



అంబర్‌పేటలో కల్తీ పెరుగు తయారీ యూనిట్

ఏంది..? అధికారుల సైలెన్స్ వెనకున్న మర్మమేంది? అనే ముచ్చటపై 'ఇయ్యాల్టి'స్పెషల్ స్టోరీ...

### కల్తీల కాదేదీ అనర్థం..
### అంబర్‌పేటలనే కాదు అంతా నకిలీమయం!

కల్తీకి కాదేదీ అనర్థం అన్నట్టు తయారైంది అంబర్ పేటలో పరిస్థితి. నకిలీ ఏదో పోల్చుకోలేని దుస్థితి దాపరించింది. 'పైసలు ఖర్చు పెట్టి రోగాన్ని కొనుక్కున్నంటు' అంటే ఇదేనేమో..! అంబర్‌పేట ఏరియాలో హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి బండ్ల నిర్వాహకులు కొందరు కాసుల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన మాంసంలో క్యాన్సర్లు తెచ్చే సింథటిక్ కలర్లు, నెయ్యిలో డాల్డా, అల్లం వెల్లుల్లి పేస్టులలో ఆలుగడ్డలు కలిపి దందా సాగిస్తుంటారు. వారం రోజులు హల్ చల్ చేసిన అధికారులు.. ఇప్పుడు సైలెంట్ మూడ్ లోకి వెళ్లిపోవడంతో జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

### కాస్టిక్ సోడాతో పెరుగు..
### నకిలీ నీళ్లతో పైసల వేట!

ఇటీవల అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్, జీహెచ్‌సీ అధికారులు కలిసి జరిపిన దాడిలో ఏకంగా 2,500 కిలోల కల్తీ పెరుగు దొరికింది. వేడి పాలలో కాస్టిక్ సోడా వేసి నిమిషాల్లో పెరుగుగా మార్చేస్తున్న ముఠా బట్టబయలైంది. ఈ



తెల్లారే తెరుచుకున్న బాపునగర్‌లోని ఓ వాటర్ ప్లాంట్లు

విషపూరిత పెరుగును హోటళ్లు, ఫంక్షన్లకు సప్లై చేస్తున్నట్లు తేలింది.

ఇదే కాకుండా బాపునగర్‌లో బ్రాండెడ్ పేరుతో (టాటా వాటర్ ప్లస్) ఎలాంటి లైసెన్స్ లేకుండా అస్వచ్ఛమైన వాతావరణంలో నడుస్తున్న నకిలీ వాటర్ ప్లాంట్‌పై దాడి చేసి రూ. 3.5 లక్షల సామాగ్రిని సీజ్ చేశారు. కానీ, గమ్మత్తేందంటే.. ఇన్ని దాడులు జరిగి, కేసులు బుక్కైనా.. తెల్లారేసరికి ఆయా ప్లాంట్లు మళ్లీ తెరుచుకొని యథేచ్ఛగా నడుస్తుండటం వెనుక మతలబేందో ఎవరికీ అర్థం కావడం లేదు.

### వందల్లో హోటళ్లు..
### వేలల్లో తోపుడు బండ్లు.. నిఘా కరువు!

అంబర్‌పేట పరిధిలో ఫుడ్‌సేఫ్టీ అనుమతులున్న హోటళ్లు, రెస్టారెంట్లు వందల్లో ఉంటే.. పానీపూరి, నూడుల్స్, చిరుతిళ్ల తోపుడు బండ్లు వేలల్లో ఉన్నాయి. వైన్ షాపులు, ప్రైవేట్ హాస్టళ్లు, బేకరీలు ఇలా ఎక్కడ చూసినా కల్తీ భూతం కాపు కాసి కూర్చుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చి అరకొర జరిమానాలు వేసి 'మమ' అనిపిస్తున్నారే తప్ప.. కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### 'హత్యాయత్నం' కేసులన్నారు..
### పీడీ యాక్ట్ ఏమాయే?

హైదరాబాద్ నగరంలో కల్తీకి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో 28 మందితో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటైంది. కల్తీని సాధారణ ఉల్లంఘనగా కాకుండా 'హత్యాయత్నం' కింద చూస్తామని, అవసరమైతే పీడీ యాక్ట్ పెడతామని సీపీ సజ్జనార్ సార్ గట్టిగనే హెచ్చరికలు జారీ చేశారు. కాగా...

వారం హడావుడి చేసి ఎందుకు సైలెంట్ అయ్యారని, అధికారులు సీజ్ చేసిన ప్లాంట్లు తెల్లారేసరికి ఎట్లా ఓపెన్ అవుతున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తుండా..ప్రజారోగ్యంతో ఆడుకునే కల్తీ దందాలపై అధికారులు ఇప్పటికైనా 'తూతూ మంత్రం' తనిఖీలు ఆని, ఉక్కుపాదం మోపాలని అంబర్ పేట పబ్లిక్ డిమాండ్ చేస్తున్నారు.



తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో
# బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 2:** అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, రాబోయే జీహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ రోజు మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లకుంట డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు గంగిశెట్టి లిఖిత అమర్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలేరు.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, పార్టీ నాయకులు, పులిజాల గెల్వయ్య, బుచ్చిరెడ్డి, ప్రదీప్ రావు,విజయేంద్ర సాగర్, ఉద్యమ నాయకుడు కూర నరేందర్,రాము యాదవ్, రమేష్, భూపతినాథ్,శంకర్, భాస్కర్ గౌడ్, ఆర్కె బాబు, సురేష్ గౌడ్ ,రఘురాం రెడ్డి,రమణ నాయుడు, అబ్దుల్ కలీం,వెంకటేశ్,క్రిస్టలేట్ , రజియా బేగం, శ్యామల,స్వప్న, మంద బిక్షపతి, కాస ప్రవీణ్, కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అమరుల త్యాగాల ఫలితమే
# తెలంగాణ రాష్ట్రం...

- డాక్టర్ గౌతమ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 2:** తెలంగాణ అమరుల త్యాగ ఫలితంగా రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావు అన్నారు. ఈ రోజు మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు బర్కత్ పుర బీజేపీ నగర కార్యాలయంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డాక్టర్ గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్యామ్ రాజ్ , కన్నె రమేష్ యాదవ్,పందిర్ల ప్రసాద్,సూర్య ప్రకాష్ సింగ్, కార్యదర్శి మూల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

### - తెలంగాణ విజన్-2047
### లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 2:** అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న



అనంతరం.. పరేడ్ గ్రౌండ్స్‌లో సీఎం మాట్లాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ ప్రసంగం మొదలు పెట్టిన సీఎం.. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాల సక్సెస్ గురించి వివరించారు. తెలంగాణ కలను సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు, కృషి చేసిన సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు. పుట్టుకనీది, చావునీది.. బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేసుకున్నారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచీ రాష్ట్ర హితం కోసమే శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని, ఎవరికి పట్టం కట్టాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. ప్రభుత్వమంటే నలుగురి చేతిలో పెత్తనం కాదన్నారు.

## ఆవిర్భావం రోజున..అమరవీరుల స్థూపానికి అవమానం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున అమరవీరుల స్థూపాన్ని విస్మరించడం దుండిగల్ సర్కిల్‌లో చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేక తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని కొనియాడే అధికారులు, అమరవీరులను అవమానించేలా ప్రవర్తిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తెలంగాణ ఆవిర్భావం నుంచి అమర వీరుల స్థూపాలను ప్రత్యేకంగా అలం కరించి, వారికి ఘన నివాళులు అర్పించడం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సందర్భాల్లో జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారడంతో తెలంగాణ అమరవీరులను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందన్న విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. దుండిగల్ సర్కిల్ అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి పండుగలా నిర్వహిస్తున్న తరు ణంలో, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు అంటున్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వ్యవహార శైలి, అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శిస్తున్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుంది



### పవన్ కల్యాణ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 2:** హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ఈ సాయంత్రం నాలుగన్నర నుంచి ఐదున్నర గంటల వరకు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పవన్ మాట్లాడుతూ.. గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ మాతో కలిసి వస్తుందో లేదో తెలియదు కాని జనసేనా తప్పకుండా పోటీ చేస్తోందని అన్నారు.

గతంలో మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీచేసే అవకాశం వచ్చినా చేయలేదని తెలిపారు.

తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన సీపీఎం, ఎంఐఎంలను ప్రశ్నించ కుండా, కేవలం జనసేనను మాత్రమే ఎందుకు ప్రశ్నిస్తుండటంపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిపోవడానికి సిద్ధపడే పార్టీ పెట్టానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పటేల్ నగర్ చౌరస్తాలో
# జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

### అంబర్ పేట పటేల్ నగర్ చౌరస్తాలో

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 2:** అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను



అంబర్ పెట్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బాగ్ అంబర్‌పేట భరత్ నగర్‌లో

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 2:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో భరత్ నగర్ శక్తి కేంద్రం ప్రముఖ్ ఇమిడి రఘునందన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, వేముల అశోక్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ లు ఈ కార్యక్రమంలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, నెహ్రూ చేసిన తప్పిదం వల్లే నిజాం పాలన కింద తెలంగాణ నలిగిపోయిందని, ఆ తర్వాత 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత్‌లో విలీనమైందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో బీజేపీ పాత్రను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పి. నాగరాజు చారి, ఏడెల్లి బాలు, మస్కా మహేష్, బాలాజీ, వంజరి రవీందర్, జై అనిల్ కుమార్, కె. చంద్రశేఖర్, అశ్విని రమేష్, డాక్టర్ హరిచరణ్, గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, ఇ. మహేష్, చిట్టిబాబు, శివరావు,



శ్రీనివాస్, రామ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ ● చూసి ముర్వాలే మంగళవారం, జూన్ 2, 2026


## మూసేసే ముందు కొన్న లాటరీ టికెట్.. రాత్రికి రాత్రే కోటీశ్వరురాలైన మహిళ.. !



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 2:** అదృష్టం ఎప్పుడు, ఎలా వరిస్తుందో ఎవరూ ఊహించలేరు. అమెరికాలోని మేరీల్యాండ్‌కు చెందిన ఒక మహిళకు సరిగ్గా ఇలాంటి అద్భుతమైన అనుభవమే ఎదురైంది. కథనం ప్రకారం.. సదరు మహిళ ఒకరోజు రాత్రి తన రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి వెళ్లేటప్పుడు మార్గమధ్యంలో ఉన్న ఒక లోకల్ స్టోర్‌కు వెళ్లింది. అయితే ఆమె అక్కడికి చేరుకునే సరికి సమయం దాటిపోవడంతో యజమాని దుకాణాన్ని మూసివేయడానికి సిద్ధమవుతున్నాడు. సాధారణంగా అయితే ఎవరైనా షాప్ మూసేస్తున్నారని చూసి వెనక్కి తిరిగి వెళ్లిపోతారు. కానీ, ఆ మహిళ మాత్రం ఎలాగైనా లాటరీ టికెట్ కొనాలని నిశ్చయించుకుని, దుకాణదారుడిని రిక్వెస్ట్ చేసి లోపలికి వెళ్లింది. చివరి నిమిషంలో బోనస్ మ్యాచ్ 5 అనే లాటరీ టికెట్‌ను కొనుగోలు చేసింది.మరుసటి రోజు లాటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఆమె తన టికెట్ నంబర్లను సరిచూసుకోగా.. ఆమె నంబర్లకు మొదటి బహుమతి లభించినట్లు తేలింది. ఆ ఆఖరి నిమిషం టికెట్‌కు ఏకంగా 50,000 డాలర్లు (భారతీయ కరెన్సీలో సుమారు రూ. 4.1 కోట్లు) జాక్‌పాట్ తగిలింది. మొదట ఆమె ఆ నంబర్లను చూసి నమ్మలేకపోయింది. టికెట్‌ను పదే పదే చెక్ చేసుకుని, తనకు నిజంగానే కోట్లాది రూపాయల బహుమతి వచ్చిందని గ్రహించి ఆనందంతో కేకలు వేసింది. ప్రస్తుతం ఈ అదృష్టవంతురాలైన మహిళ వార్త సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.



## వారణాసి షూటింగ్‌కు బ్రేక్..

### ప్రియాంక చోప్రా ఫోటోలు వైరల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో వారణాసి చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. షూటింగ్‌లో బిజీగా ఉన్నప్పటికి కూడా ప్రియాంక తన కోసం కొంత సమయం కేటాయించుకుంటుంది. పూల్‌లో రిలాక్స్ కావడం, స్కిన్ కేర్, నేరేడు పండ్లు తినడం వంటి రొటీన్‌ను అభిమానులతో పంచుకుంది.



## వావ్ ..జబర్దస్త్ పవిత్ర స్టన్నింగ్ ఫోటోలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** జబర్దస్త్ ఫేమ్ పవిత్ర స్టన్నింగ్ ఫోటోలను పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అచ్చం హీరోయిన్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు

## మ్యూజికల్ జర్నీ స్టార్ట్..

### 'సిగ్మా'ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చిన ఫరియా అబ్దుల్లా



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** టాలీవుడ్ యంగ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా గత ఏడాది 'గుర్రం పాపిరెడ్డి' అనే చిత్రంతో ప్రేక్షకులను మెప్పించింది. ఇటీవల 'గాయపడ్డ సింహం' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే ప్రస్తుతం ఈ బ్యూటీ, టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ సరసన 'సిగ్మా' అనే భారీ యాక్షన్ ఎంటర్ టైనర్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. తమిళ స్టార్ హీరో, తమిళనాడు ప్రస్తుత ముఖ్యమంత్రి దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. తమన్ సంగీతం అందిస్తుండగా.. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** రెగ్యులర్ గా బోల్డ్ ఫొటోలు షేర్ చేసే తమిళ భామ దివ్యభారతి తాజాగా చీరలో ధగధగా మెరిపిస్తూ ఫొటోలు షేర్ చేసింది.

చీరలో సెక్సీగా..
దివ్యభారతి ధగధగలు..

## ఐపీఎల్ ఫైనల్‌లో మెరిసిన బ్యూటీ..! ఆమె వాచ్ ధర తెలిస్తే షాకే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సాధించిన విజయం క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించింది. అయితే, మైదానంలో ఆటగాళ్ల ప్రదర్శనతో పాటు, గ్యాలరీలో సందడి చేసిన అనుష్క శర్మ స్టైల్ కూడా ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో తన భర్త విరాట్ కోహ్లీకి మద్దతు తెలపడానికి వచ్చిన ఆమె, ఎంతో హుందాతనంతో అందరినీ ఆకట్టుకున్నారు. సాధారణమైన తెల్లటి దుస్తులు ధరించి కూడా, లగ్జరీ ఫ్యాషన్‌ను ఎలా ప్రదర్శించవచ్చో ఆమె నిరూపించారు.అనుష్క శర్మ ఎంచుకున్న ఈ తెల్లటి దుస్తులు ఎంతో ప్రశాంతంగా, క్లాసీగా ఉన్నాయి. ఆమె సెజాన్ లియోనార్డ్ వైట్ టాప్ మరియు వైడ్ లెగ్ ట్రౌజర్లను జత చేసి ఒక విలక్షణమైన సిల్హౌట్‌ను సృష్టించారు. స్టేడియం వంటి క్రీడా వేదికలకు వెళ్ళేటప్పుడు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా, విలాసవంతంగా ఎలా కనిపించాలో ఆమె ఈ లుక్ ద్వారా నేర్పించారు. ఈ దుస్తుల మొత్తం విలువ దాదాపు 25 వేల రూపాయల వరకు ఉంటుంది. అయితే ఆమె లుక్‌లో అసలైన హైలైట్ మాత్రం ఆమె చేతికి ఉన్న ఖరీదైన గడియారం. సోషల్ మీడియాలో వైరల్ అయిన అనుష్క శర్మ ఫోటోలను నిశితంగా గమనిస్తే, ఆమె ధరించిన వాచ్ కార్టియర్ పాంథెర్ కలెక్షన్‌కు చెందినదని స్పష్టమవుతోంది. ఈ లగ్జరీ వాచ్ విలువ



సుమారు 28 లక్షల రూపాయలు ఉంటుందని ఫ్యాషన్ నిపుణులు చెబుతున్నారు. ఇది కేవలం సమయాన్ని చూపే పరికరం మాత్రమే కాదు, ఒక అద్భుతమైన ఆభరణం. 1980లలో ప్రారంభమైన ఈ పాంథెర్ కలెక్షన్, తన ప్రత్యేకమైన బ్రాస్‌లెట్ డిజైన్ మరియు హుందాతనంతో ఇప్పటికీ సెలబ్రిటీల ఫేవరెట్‌గా కొనసాగుతోంది. ఈ వాచ్ ఆమె తెల్లటి దుస్తుల మధ్యలో ఎంతో ప్రత్యేకంగా కనిపిస్తూ, ఆమె లుక్‌కు రాజసాన్ని జోడించింది.

## రాజశేఖర్ కోసం విజయ్ సేతుపతిని తీసేశారా..

### 'రౌడీ జనార్ధన'టీం షాకింగ్ డెసిషన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** తమిళ ఇండస్ట్రీలోనే కాకుండా ఇండియా లెవల్లో విలక్షణ నటుడిగా విజయ్ సేతుపతికి ఉన్న క్రేజ్ అంతా



ఇంతా కాదు. ఆయన ఒక సినిమా చేస్తున్నాడు అంటే అంచనాలు ఒక రేంజ్ లో ఉంటాయి. అది అయన నటనకు, డేట్స్‌కు ఉన్న డిమాండ్. ఈ కారణంగానే చాలా సినిమాలను మిస్ చేసుకున్నాడు ఈ నటుడు. ఇటీవల, స్టార్ దర్శకుడు సుకుమార్ సైతం 'పుష్ప' చిత్రం కోసం చాలా కాలం వేచి చూశారు. అయినప్పటికీ సేతుపతి అందుబాటులోకి రాకపోవడంతో ఆ పాత్ర ఫాహద్ ఫాజిల్‌ను వరించింది. కేవలం తెలుగు, తమిళంలోనే కాకుండా కన్నడ, మలయాళ, హిందీ చిత్రాల నుండి కూడా ఆయనకు భారీ ఆఫర్లు వస్తుంటాయి. కానీ, బయటి భాషా చిత్రాల ఎంపికలో సేతుపతి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. టాలీవుడ్‌లో 'ఉప్పెన' తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్లమ్ డాగ్' మినహా ఆయన మరే ఇతర చిత్రానికి సులువుగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ మూవీ 'రౌడీ జనార్ధన'ఈ చిత్రంలోని పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం చిత్ర యూనిట్ మొదటి నుండి విజయ్ సేతుపతినే అనుకున్నారు టీం. ఆయనను దృష్టిలో పెట్టుకునే దర్శకుడు ఆ పాత్రను మలిచారు. సేతుపతి గ్రీన్ సిగ్నల్ ఇస్తే అడిగినంత పారితోషకం ఇవ్వడానికి నిర్మాత దిల్ రాజు కూడా సిద్ధపడ్డారు.



## మీకోసం చేతులు విరగకొట్టుకోవడమే కాదు రక్తం చిందిస్తా..: రామ్ చరణ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 2:** రామ్ చరణ్ హీరోగా, ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. ఇదివరకు విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం కోసం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇదివరకే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా పలు కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం దేశవ్యాప్తంగా ముమ్మరంగా ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ ఈవెంట్ లో రామ్ చరణ్ మాట్లాడుతూ.. విజయవాడలో ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ లా లేదు .. సక్సెస్ మీట్ లా ఉంది. విజయవాడలో చెయ్యాలని అనుకున్నాం.. ఇది మాకు లక్కీయాస్ట్ సిటీ.. ఆ లక్కు కోసమే ఇక్కడకి వచ్చాము.. పెద్ది అన్ని విజువల్స్ చూశారు.. ఎన్నో కథలు వింటుంటాం.. కొన్ని కథలు నచ్చుతాయి, కొన్ని కథలు ఆశ్చర్యపరుస్తాయ్.. కానీ పెద్ది కథ నా గుండెలను తాకిన కథ.. నిజంగా ఇలాంటి సినిమాలు పదేళ్లకు ఒకసారి వస్తాయ్. పెద్ది సినిమా చాలా చేసింది.. వ్యక్తిగతంగా నన్ను ఒక మంచి దారిలోకి మార్చింది.. ఒక యాక్టర్ గా చాలా సంతృప్తి ఇచ్చిందన్నారు.



## అయ్యో తేజూ..! ఉయ్యాల చీరే ఉరితాడైంది..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 2:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం కప్రాయపల్లి గ్రామానికి చెందిన పుదుత శంకర్, మమత దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ దంపతులు తమ పిల్లలను ఉన్నంతలో అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. వేసవి సెలవులు కావడం వద్ద పిల్లలు ఇంటి వద్దే ఉంటున్నారు. అయితే రెండో కుమార్తె తేజశ్రీ (11) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. తమ్ముడు, చెల్లి బయటికి వెళ్ళగా తేజశ్రీ ఇంట్లోనే ఆడుకుంటుంది. ఇంటికి మూడు గదులు ఉండగా మధ్య గదిలో సీలింగ్ రాడ్డుకు చీరతో ఉయ్యాల కట్టుకొని ఊగుతోంది.



ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చీర మెలిక తిరిగి మెడ భాగంలో చుట్టుకుపోయింది. ఇంటి ముందు పనిచేస్తున్న తల్లి మమతకు.. కూతురు తేజశ్రీ అలికిడి వినిపించలేదు. దీంతో తల్లి ఇంట్లోకి వెళ్లి చూడగా, అపస్మారకస్థితిలో ఉన్న కూతురిని చూసి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి బాలికను కాపాడేందుకు బీబీనగర్ ఎయిమ్స్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. క్షణాల్లో జరిగిన ఈ ప్రమాదం తల్లిదండ్రులను శోకసంద్రంలో ముంచెత్తింది.

చిన్నారి మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలోనూ విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భువనగిరి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ విడకు కాలిగోళ్లు తినడం అంటే చాలా ఇష్టం.. తన కూతురినీ వదలకుండా..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 2:** సాధారణంగా కొందరికి ఒత్తిడిలోనో, ఖాళీగా ఉన్నప్పుడో చేతి గోళ్ళు కొరకడం అలవాటు ఉంటుంది. చిన్నపిల్లల్లో ఈ అలవాటు మరింత ఎక్కువగా కనిపిస్తుంది. కానీ, ఎవరైనా చేతి గోళ్లను కాకుండా, తమ కాలి గోళ్లను కొరికి తింటారా? అదీ ఒకటి రెండు రోజులు కాదు, ఏకంగా 26 ఏళ్లుగా ఈ అలవాటును కొనసాగిస్తున్నారంటే నమ్ముతారా? వినడానికే చాలా వింతగా, కాస్త అసహ్యంగా అనిపించినా ఇది నిజం. బ్రిటన్‌కు చెందిన ఒక మహిళకు ఉన్న ఈ వింత వ్యసనం గురించిన వివరాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.బ్రిటన్‌కు చెందిన 28 ఏళ్ల చార్లీ అనే మహిళకు ఈ వింత అలవాటు ఉంది. ఆమెకు కేవలం రెండేళ్ల వయసు ఉన్నప్పటి నుండి తన కాలి గోళ్లను నోటితో కొరికి తినడం అలవాటుగా మారింది. అంటే దాదాపు 26 ఏళ్లుగా ఆమె ప్రతిరోజూ ఈ పని చేస్తూనే ఉంది. చార్లీ వ్యసనం ఇక్కడితోనే ఆగలేదు. ఆమెకు ఒక కూతురు ఉంది. చార్లీ తన కూతురి చేతి మరియు కాలి గోళ్లను కత్తిరించిన తర్వాత, ఆ గోరు ముక్కలను పారేయకుండా వాటిని కూడా నోట్లో వేసుకుని నమిలి తింటుంది. కాలి గోళ్లను కొరకడం వల్ల ఆమెకు చాలాసార్లు కాళ్లు నొప్పెట్టడం, రక్తం రావడం వంటివి జరిగాయి. అయినప్పటికీ ఆమె ఆ అలవాటును మానుకోలేకపోతోంది. గోళ్లు కొరకడం వల్ల తనకు ఒక రకమైన ఉపశమనం లభిస్తుందని ఆమె చెబుతోంది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396